

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



# హింసపై జగన్ సర్కార్‌కు మరక

## ఈసీ కన్నెర్రతో 16 మంది అధికారులపై వేటు

- పల్నాడు జిల్లా కలెక్టర్ బదిలీ
- పల్నాడు, అనంతపురం జిల్లా ఎస్పీల సస్పెన్షన్
- తిరుపతి ఎస్పీ బదిలీ
- మరో 12 మంది కిందిస్థాయి పోలీసు అధికారుల సస్పెన్షన్
- అందరిపైనా శాఖా పరమైన విచారణ
- సీఎస్, డీజీపీని నిలదీసిన ఈసీ
- రెండు రోజుల్లో అన్ని కేసులపై చర్యల నివేదిక ఇవ్వాలి
- అన్ని జిల్లాల ఎస్పీలను బాధ్యులను చేయాలి
- ఎట్టి పరిస్థితుల్లో హింసాత్మక ఘటనలు పునరావృతం కాకుడదు
- రాష్ట్ర ప్రభుత్వానికి ఈసీ ఆదేశాలు
- కేంద్ర బలగాలు కౌంటింగ్ ముగిసిన 15 రోజుల వరకు రాష్ట్రంలోనే కొనసాగింపు

2




శివశంకర్ పల్నాడు కలెక్టర్

బిందుమాధవ్ పల్నాడు ఎస్పీ

క్రిష్ణకాంత్ పటేల్ తిరుపతి ఎస్పీ

అమిత్ బర్దర్ అనంతపురం ఎస్పీ

### విజయోత్సవ సభగా
## మహానాడు

అమరావతి: నేటి వరకు ఎన్నికల ప్రక్రియతో తలమునకలైవున్నందున, కొద్ది రోజుల్లో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ చేపట్టవలసి ఉన్నందున, ఈ నెల 27, 28ల్లో జరగవలసిన టీడీపీ మహానాడును వాయిదా వేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మహానాడు సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో జరిగే ఎన్టీఆర్‌కు నివాళి కార్యక్రమాలు, అన్న, రక్తదాన కార్యక్రమాలు రెట్టించిన ఉత్సాహంతో జరుగుతాయి. విజయోత్సవ సభగా మహానాడు నిర్వహించే విషయంపై త్వరలో నిర్ణయం తీసుకుంటారు.

### పోలీసుల వైఫల్యంతోనే
## దాడులు

- మండిపడ్డ చంద్రబాబు
- తప్పు చేసిన పోలీసు అధికారులపై కేసు పెట్టాలని డిమాండ్

6

### ఈ-ఆఫీసు మూసివేతపై
## అనుమానాలు

- అప్‌గ్రేడేషన్ పేరుతో అక్రమాలకు పాల్పడే అవకాశం
- ఇప్పటికే కీలక రికార్డులు మాయమైనట్లు తెలిసింది



- ఎన్నికల ఫలితాల ముందు హడావుడి ఎందుకు
- ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకోవాలి
- గవర్నర్‌కు చంద్రబాబు లేఖ

2

**కీలక ఫైళ్లు, పత్రాలు మాయం చేసే కుట్ర**

\- వర్ల రామయ్య

3

**135 సీట్లతో టీడీపీ గెలుస్తుంది**

\- సోమిరెడ్డి

3

**ఫలితాలతో జగన్‌రెడ్డి బ్యాచ్‌కి షాక్ తప్పదు**

\- మాజీమంత్రి దేవినేని

5

## పేదల ద్రోహి జగన్‌రెడ్డి!

- పోలింగ్ ముందు చూపించింది కపటప్రేమే
- ఎన్నికల ముందు ఖాతాల్లో డబ్బులేస్తానంటూ హడావుడి
- పోలింగ్ తరువాత 14న వేసుకోవాలని చెప్పిన ఈసీ
- ఓట్ల జాతర ముగిశాక పేదలతో పనేముందని జగన్ ఆలోచన
- వేలకోట్ల నిధులు సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టే కుట్ర
- గవర్నర్‌ను ఆశ్రయించిన టీడీపీ
- ఆయన ఆదేశాలతో అరకొరగా నిధులు విడుదల చేసిన జగన్ సర్కార్
- చెల్లించాల్సింది రూ.14వేల కోట్లు, ఇచ్చింది రూ.2 వేల కోట్లు
- మిగిలిన మొత్తం అస్మదీయులకే?

5

## ఈసీ షాక్‌తో పోలీసుల్లో కదలిక

- పలువురు వైసీపీ రౌడీ మూకల అరెస్ట్
- పల్నాడులో వైసీపీ నేతల ఇళ్లలో పెట్రోల్ బాంబులు స్వాధీనం
- గొడవలు అరికట్టాలని సీఎస్, డీజీపీ, ఈసీలకు హైకోర్ట్ ఆదేశం

4



మహారాష్ట్రలోని కొల్హాపూర్ శ్రీమహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి.





మహారాష్ట్రలోని శ్రీషిరిడి సాయిబాబాను దర్శించుకున్న చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి.

# ఈ-ఆఫీసు మూసివేతపై అనుమానాలు

- అప్‌గ్రేడేషన్ పేరుతో అక్రమాలకు పాల్పడే అవకాశం
- ఇప్పటికే కీలక రికార్డులు మాయమైనట్లు తెలిసింది
- ఎన్నికల ఫలితాల ముందు హడావుడి ఎందుకు
- ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకోవాలి
- గవర్నర్‌కు చంద్రబాబు లేఖ

అమరావతి(చైతన్యరథం): ఈ-ఆఫీసును కొద్దిరోజుల పాటు మూసివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై టీడీపీ అధినేత చంద్రబాబు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ నెల 17నుంచి 25 వరకు అప్ గ్రేడేషన్ పేరుతో ఈ ఆఫీస్ మూసివేత సరికాదన్నారు. ఈ వ్యవహారాన్ని నిలిపివేయాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గురువారం చంద్రబాబు లేఖ రాశారు. మరికొద్ది రోజుల్లో కొత్త ప్రభుత్వం వస్తున్న తరుణంలో ఇప్పటికిప్పుడు ఈ ఆఫీస్ అప్ గ్రేడేషన్ (పునరుద్ధరణ,మెరుగుపర్చడం) అవసరం లేదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పారదర్శకత పాటించని ఈ ప్రభుత్వంలో ఈ-ఆఫీస్ వ్యవహారంలో అక్రమాలు జరిగే అవకాశం ఉందని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పటికే పలు కీలకమైన రికార్డులు మాయమైనట్లు తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని ఫైళ్ళు,నోట్ ఫైళ్ళు, రికార్డ్‌లు మాయంకాకుండా భద్రపరచాలని కోరారు.



### లేఖలోని అంశాలు:

ఈ-ఆఫీస్ వెర్షన్‌ను అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం షెడ్యూల్ చేసిన ఈ-ఆఫీస్ వెర్షన్ అప్ గ్రేడ్ వల్ల సీఎంవో, చీఫ్ సెక్రటరీ, ప్రభుత్వ విభాగాల సేవలకు సంబంధించి ఈ నెల 17 నుండి 25 వరకు ఈ ఆఫీస్ అందుబాటులో ఉండదు.

అత్యవసరంగా ఇప్పుడు చేపట్టిన ఈ విధానంపై అధికారులు,రాజకీయ పార్టీల్లో అనుమానాలు ఉన్నాయి

గత 5 ఏళ్లలో ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలకు సంబంధించిన జీవోలను కూడా ప్రభు త్వం వెబ్‌సైట్‌లో పెట్టడకుండా రహస్యంగా ఉంచుతోంది.

అడ్డగోలుగా విడుదల చేసిన జీవోలను, ప్రభుత్వ పారదర్శకతను ప్రశ్నించినవారిపై ప్రభుత్వం దాడి చేసింది.

ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న ఈ సమయంలో ఈ-ఆఫీస్ వెర్షన్ మార్పు కోసం నిర్ణయం తీసుకోవడం సరికాదు.

17వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఈ ఆఫీస్ మూసివేత, అప్ గ్రేడ్ ప్రక్రియను కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టేదాకా నిలిపివేయాలని సీఎస్‌ను ఆదేశించాలి

ఇప్పటికే పలు కీలకమైన రికార్డులు మాయమైనట్లు తెలిసింది.

కొద్దిరోజుల క్రితం నిబంధనలకు విరుద్ధంగా పలు రికార్డులను సీఐడీ కూడా అనుమతి లేకుండా కాల్చేసింది.

ప్రభుత్వ రికార్డుల మాయం, కాల్చివేతపై సీఈఓకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఈ నేపథ్యంలో అన్ని ఫైళ్ళు, నోట్ ఫైళ్ళు, రికార్డ్‌లు మాయంకాకుండా భద్రపరచాలి. అన్ని హెచ్ఓడీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

ఇప్పటికే సీసీ కెమెరాలు ఉన్న చోట పరిశీలన జరపాలి.

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉన్న ఫిజికల్ డాక్యుమెంట్లు, డిజిటల్ డాక్యుమెంట్లు భద్రపరిచేలా చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇవ్వాలి.

# హింసపై జగన్ సర్కార్‌కు మరక

## ఈసీ కన్నెర్రతో 16 మంది అధికారులపై వేటు

- పల్నాడు జిల్లా కలెక్టర్ బదిలీ
- పల్నాడు, అనంతపురం జిల్లా ఎస్పీల సస్పెన్షన్
- తిరుపతి ఎస్పీ బదిలీ
- మరో 12 మంది కిందిస్థాయి పోలీసు అధికారుల సస్పెన్షన్
- అందరిపైనా శాఖా పరమైన విచారణ
- సీఎస్, డీజీపీని నిలదీసిన ఈసీ
- రెండు రోజుల్లో అన్ని కేసులపై చర్యల నివేదిక ఇవ్వాలి
- అన్ని జిల్లాల ఎస్పీలను బాధ్యులను చేయాలి
- ఎట్టి పరిస్థితుల్లో హింసాత్మక ఘటనలు పునరావృతం కాకుడదు
- రాష్ట్ర ప్రభుత్వానికి ఈసీ ఆదేశాలు
- కేంద్ర బలగాలను కౌంటింగ్ ముగిసిన 15 రోజుల వరకు రాష్ట్రంలోనే కొనసాగింపు




శివశంకర్ పల్నాడు కలెక్టర్

బిందుమాధవ్ పల్నాడు ఎస్పీ

క్రిష్ణకాంత్ పటేల్ తిరుపతి ఎస్పీ

అమిత్ బర్డర్ అనంతపురం ఎస్పీ

అమరావతి,చైతన్యరథం: ఎన్నికల్లో ఓడిపోతామనే నైరాశ్యంతో గత మూడు రోజులుగా వైసీపీ రౌడీమూకలు, వారి వత్తాసు పలికిన పోలీసులు మూడు జిల్లాల్లో పారించిన రక్తపాతంపై ఈసీ కన్నెర్ర చేయడంతో జగన్ సర్కార్‌కు మరక అంటుకుంది. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలు కాపాడడంలో ఘోరంగా విఫలమయ్యారంటూ సీఎస్, డీజీపీని మందలించిన కేంద్ర ఎన్నికల సంఘం 16 మంది అధికారులపై వేటు వేసింది. మూడు రోజుల పాటు హింస కొనసాగుతూ ఉంటే ఏం చేస్తున్నారని మండిపడిన ఈసీ పెద్ద ఎత్తున చర్యలను చేపట్టింది. ముఖ్యంగా పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో అధికారుల వైఫల్యంతో హింస చేలరేగినట్లు భావించిన కేంద్ర ఎన్నికల సంఘం వారిపై వేటు వేసింది. హింస అధికంగా చోటు చేసుకున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్‌ను బదిలీ చేసింది. పల్నాడు, అనంతపురం జిల్లా ఎస్పీలు జి.బిందుమాధవ్, కృష్ణకాంత్ పటేల్‌ను సస్పెండ్ చేసింది. తిరుపతి ఎస్పీ అమిత్ బర్దర్‌ను బదిలీ చేసింది. వీరితోపాటు మరో 12 మంది కిందిస్థాయి అధికారులను విధుల నుండి సస్పెండ్ చేసింది. అంతటితో ఆగక వీరందరిపైనా శాఖా పరమైన విచారణ జరపాలని సీఎస్, డీజీపీలను ఆదేశించింది. ప్రత్యేక విచారణా బృందాన్ని నియమించి హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న ప్రతి కేసుపై విచారించి రెండు రోజుల్లో చర్యల నివేదిక కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించింది. ఘటనలకు సంబంధించిన ఐపీసీ, ఇతర చట్టాల సెక్షన్లతో ఎఫ్ఐఆర్‌లను అప్‌డేట్ చేయాలని చెప్పింది.

### ఎట్టి పరిస్థితుల్లో హింసాత్మక ఘటనలు పునరావృతం కాకూడదు

ఎన్నికల అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వ సీఎస్, డీజీపీని ప్రత్యేకంగా ఢిల్లీకి పిలిపించుకొని ఈసీ వివరణ తీసుకుంది. గురువారం మధ్యాహ్నం సీఎస్, డీజీపీ ఈసి కార్యాలాయానికి వెళ్లి ఎన్నికల కమిషనర్లకు హింసకు గల కారణాలపై అరగంట పాటు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈసీ వీరి పనితీరుపై తన అసంతృప్తి వ్యక్తం చేసింది. వరుసగా హింసాత్మక ఘటనలు జరుగుతుంటే మీరేం చేస్తున్నారని, ఏం చర్యలు తీసుకున్నారని వరుసపెట్టి ప్రశ్నలతో ఈసీ వీరిద్దరిని ఉక్కిరిబిక్కిరి చేసింది. దీంతో 16 మంది అధికారులపై వేటుకు సీఎస్, డీజీపీ ఈసీకి సూచించారు. కాగా ఇటువంటి హింసాత్మక ఘటనలు ఎట్టి పరిస్థితుల్లో పునరావృతం కాకూడదని సీఎస్, డీజీపీని ఈసీ హెచ్చరించింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగక్కుండా అన్ని జిల్లాల ఎస్పీలను బాధ్యులను చేయాలని ఆదేశించింది. సీఎస్, డీజీపీ పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, నిందితులను కఠినంగా శిక్షించేలా వెనువెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కాగా రాష్ట్రంలో కౌంటింగ్ ముగిసిన తర్వాత 15 రోజుల వరకు 25 కంపెనీల కేంద్ర బలగాలను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా అందుకు ఈసీ అంగీకరించింది. ఈమేరకు కేంద్ర హెూంశాఖా మంత్రికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపింది.

### సస్పెండ్ అయిన 12 మంది కిందిస్థాయి అధికారులు

ఎన్నికల్లో హింసపై ఈసీ వేటు వేసిన 12 మంది కిందిస్థాయిలో అధికారుల్లో నలుగురు తిరుపతి జిల్లాకు చెందని వారు. తిరుపతి ఎస్‌డిపి ఎ.సురేందర్‌రెడ్డి, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కె.రాజశేఖర్, తిరుపతి స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి ఎం.భాస్కర్‌రెడ్డి, అలిపిరి ఇన్‌స్పెక్టర్ ఓ.రామచంద్రారెడ్డి సస్పెండ్ అయ్యారు. పల్నాడు జిల్లాలో ఆరుగురు అధికారులను సస్పెండ్ చేశారు. గురజాల ఎస్‌డిపిఓ ఎ.పుల్లారావు, నరసరావుపేట ఎస్‌డిపీఓ వీఎస్ఎన్ వర్మ, స్పెషల్ బ్రాంచ్ సీఐలు కె.ప్రభాకర్‌రావు, ఈ.బాలనాగిరెడ్డి, కారంపూడి ఎస్ఐ-ఎం.రామాంజనేయులు, నాగార్జునసాగర్ ఎస్ఐ డీ.వీ. కొండారెడ్డి సస్పెన్షన్‌కు గురయ్యారు. అనంతపురం జిల్లాలో ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశారు. తాడిపత్రి ఎస్‌డిపీ సీ.ఎం.గంగయ్య, తాడిపత్రి సీఐ ఎస్.మురళీకృష్ణ సస్పెండ్ అయిన వారిలో ఉన్నారు.

### గవర్నర్‌కు వైసీపీ ఫిర్యాదు సిగ్గుచేటు!

ఎన్నికలు, ఎన్నికల అనంతరం వైసీపీ రౌడీమూకలు ఏవిధంగా హింసకు పాల్పడింది రాష్ట్ర ప్రజలంతా చూశారు. కానీ వైసీపీ నేతలు మాత్రం నలుగురు నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుగా గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో పోలీస్ యంత్రాంగం విఫలమైందని, వారిపైన చర్యలు తీసుకోవాలని గురువారం గవర్నర్‌ను కలిసిన మంత్రి బొత్స సత్యనారాయణ నేతృత్వంలోని బృందం కోరింది. అయితే పోలీస్ వైఫల్యానికి భాద్యులెవరు అనే విషయాన్ని వీరు మర్చిపోయినట్లుగా ప్రవర్తించారు. పోలీస్ వ్యవస్థను నడిపించేంది ఎస్పీ, డీఐజీ, ఐజీ, డీజీపీ, సీఎస్ అపైన సీఎం ఉంటారు. వీరు వైఫల్యం చెందడం అంటే జగన్‌రెడ్డి ప్రభుత్వం వైఫల్యం చెందనట్లే కదా. కింది స్థాయి అధికారులు సరిగ్గా విధులు నిర్వర్తించకపోతే పైస్థాయి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు. కేంద్ర ఎన్నికల సంఘం పిలిపించి చీవాట్లు పెట్టిన తర్వాత...వారు ఆదేశించిన తర్వాతే చర్యలు తీసుకున్నారంటే ఈ హింసాత్మక ఘటనల వెనుక ఎవరు ఉన్నారో అర్థమైపోతుంది కదా. అన్ని చోట్ల టీడీపీ కార్యకర్తలపైన, వారి ఇళ్లపైన, పార్టీ కార్యాలయాలపైన, వారి వాహనాలపైన దాడి జరిగితే వైసీపీ వాళ్లు వెళ్లి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉంది. ఓడిపోతున్నామనే నైరాశ్యంలో వైసీపీ నేతలు వివేకాన్నే కోల్పోయి ప్రవర్తిస్తున్నారు.

# కీలక ఫైళ్లు, పత్రాలు మాయం చేసే కుట్ర

## తప్పుడు పనులు చేయవద్దని అధికారులకు వర్ల రామయ్య హెచ్చరిక

- అన్నీ భద్రంగా ఉంచేలా అధికారులను గవర్నర్ ఆదేశించాలి
- అధికార మార్పిడి తథ్యం.. జగన్‌రెడ్డి గద్దె దిగటం ఖాయం
- జగన్‌కు తొత్తులుగా పనిచేసిన అధికారులు మూల్యం చెల్లించుకోవాల్సిందే
- తప్పులు బయటపడకుండా ఫైళ్ల ధ్వంసానికి అధికారుల కుయుక్తులు
- వైసీపీ తొత్తులైన పోలీసు అధికారులందరినీ సస్పెండ్ చేయాలి
- డీఎస్పీ చైతన్యను అరెస్ట్ చేయాలి

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అధికార మార్పిడి తథ్యం... జగన్‌రెడ్డి గద్దె దిగటం ఖాయమనే విషయం స్పష్టమయిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. తెలంగాణలో అధికార మార్పిడి సమయంలో ముఖ్యమైన పత్రాలను ఆటోల్లో తరలించి దగ్ధం చేసినట్లుగానే మన రాష్ట్రంలో కూడా జరిగే అవకాశం ఉదన్నారు. ఈ నేపథ్యంలో కీలకఫైళ్లను ధ్వంసం చేయకుండా గవర్నర్ చర్యలు తీసుకోవాలన్నారు. ఫైళ్లను కదిలించకుండా ఎక్కడివి అక్కడే ఉంచేలా అధికారులను గవర్నర్ ఆదేశించాలన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదేళ్ల పాలన అంతా తప్పుల తడకగానే సాగిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే జగన్‌రెడ్డి లొసుగులన్నీ బయటకు వస్తాయని.. చేసిన తప్పులు బయట పడతాయని కొంత మంది అధికారులు భయపడుతున్నారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, పత్రాలను మాయం చేయాలని చూస్తున్నారు. గతంలో ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామ రెడ్డి కొన్ని ఫైళ్లను తగలబెట్టించాడు. ఆ విధంగానే పత్రాలను మాయం చేసేందుకు జగన్ తొత్తులుగా మారి తప్పులు చేసిన అధికారులు యత్నిస్తున్నారని వర్ల అనుమానం వ్యక్తం చేశారు. ఈ- ఆఫీస్‌ను ఎలా మూసేస్తారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు రాకుండా ఈ- ఆఫీసు క్లోజ్ చేయడానికి చీఫ్ సెక్రటరీ ఏ విధంగా నోటీసులు ఇస్తారు. తప్పులు చేస్తున్న అధికారులు ఇకనైనా వాటిని మానుకోవాలి. ఇటువంటి కీలకమైన సమాయంలో తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దు. కొత్త గవర్నమెంట్ వచ్చే వరకు ఆగాలి. ఎటువంటి ఫైల్స్‌ను కదిలించడానికి వీల్లేదు. ఈ-ఫైల్స్, మ్యానువల్ ఫైల్స్ సహా అన్ని ఫైళ్లను భద్రంగా ఉంచాలని వర్ల డిమాండ్ చేశారు. పోలీసు స్టేషన్లలో ఎఫ్‌ఐఆర్‌లు తగలబెడుతున్నారు, కేసు ఫైల్స్‌ను నాశనం చేస్తున్నారు. ఈ విధంగా ఫైళ్లను ధ్వంసం చేయకుండా అన్ని స్టేషన్లకు డీజీపీ ఆదేశాలు జారీ చేయాలి. తెలిసి తప్పు చేసిన అధికారులు శిక్ష అనుభవించి తీరాల్సిందే. అధికార పార్టీ మోచేతి నీళ్లు తాగిన అధికారులు, అధికార పార్టీతో



లాలూచి పడిన అధికారులకు శిక్ష పడాల్సిందే. గత ఐదేళ్లుగా అధికారులు చేసిన అన్ని తప్పులను బయట పెడతాం. ఇప్పటికైనా పై అధికారుల మాటలు విని కింది స్థాయి అధికారులు తప్పులు చేయటం మానుకోవాలి. లేదంటే ఆ తప్పుల పాపం వారి మెడకు చుట్టుకుంటుందని వర్ల హితవు పలికారు.

### వైసీపీ తాబేదారుల్లా పోలీసులు

శాంతి,భద్రతలను కాపాడటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయింది. తాను ఓడిపోతున్నాననే విషయం జగన్‌కు బాగా అర్థమయింది. ఐప్యాక్‌లు సహా అన్నీ మూసేసుకుంటున్నారు. ఇటువంటి జగన్‌రెడ్డి మాటలు విని ఇంకా అధికారులు తప్పులు చేస్తే మూల్యం చెల్లించుకోవడానికి సిద్ధంగా ఉండాలి. మాచర్ల, చంద్రగిరి, తాడిపత్రి, నరసరావుపేటల్లో కొంత మంది పోలీసు అధికారులు వైసీపీకి కొమ్ముకాస్తూ పనిచేశారు. వైసీపీ నేతలు విధ్వంసానికి, దాడులకు పాల్పడుతున్నా పట్టించుకోలేదు. తాడిపత్రిలో డీఎస్పీ చైతన్య వైసీపీతో అంటకాగుతూ ఆ పార్టీ మూకలు రెచ్చిపోతున్నా పట్టించుకోలేదు. వైసీపీపై అంత అభిమానం ఉంటే ఆ ఖాకీ చొక్కా విప్పి వైసీపీ కండువా వేసుకోవాలి. జీతం ప్రజల దగ్గర తీసుకుని జగన్‌కు పనిచేయడం సిగ్గుచేటు. డీఎస్పీ చైతన్యపై 23 ప్రైవేట్ కేసులు ఉన్నాయి. రెండున్నర సంవత్సరాలు తాడిపత్రిలో పనిచేసి అక్కడి ఎమ్మెల్యే పెద్దారెడ్డి సేవలో తరించాడు. టీడీపీ నాయకుడు జేసీ దివాకర్ రెడ్డిని, ప్రతిపక్షాలను హింసించాడు. పోలీసు వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చాడు. పోలీసు వ్యవస్థను కించపరిచాడు. జేసీ దివాకర్ రెడ్డి ఇంటిపై అర్ధరాత్రి దాడి చేసి దివ్యాంగుడైన కిరణ్ పై మానవత్వం లేకుండా దాడి చేశాడు. కులం పేరుతో తిట్టి జేసీ ఆఫీసులోని ఫర్నీచర్‌ను సైతం ధ్వంసం చేశాడు. డీఎస్పీ చైతన్య అరాచకాలపై వెంటనే డీజీపీ స్పందించాలి. చైతన్య విధి నిర్వహణ మానేసి పెద్దారెడ్డికి తాబేదారుగా పనిచేశాడు. శాంతి భద్రతలు కాపాడే డ్యూటీ చేయలేదు. పెద్దారెడ్డికి కూలీగా పనిచేశాడు. బుద్ధి లేకుండా దివ్యాంగులపై దాడిశాడు. వెంటనే డీఎస్పీ చైతన్యను అరెస్ట్ చేసి, జుడీషియల్ కస్టడికి పంపాలి. అప్పుడే పోలీసు శాఖ గౌరవం నిలబడుతుందని వర్ల అన్నారు.

# 135 సీట్లతో టీడీపీ గెలుస్తుంది

## మాజీమంత్రి సోమిరెడ్డి ఉద్ఘాటన

- ఓటమి భయంతో వైసీపీ నేతల విధ్వంసం
- నాటి బీహార్ కంటే దారుణంగా ఏపీ పరిస్థితి
- ఇవి అహంకారానికి ఆత్మగౌరవానికి మధ్య జరిగిన ఎన్నికలు
- అరాచక పాలన అంతానికి భారీగా తరలివచ్చి ఓటేసిన జనం



అమరావతి (చైతన్యరథం): దాడులకు పాల్పడుతూ.. అరాచకం సృష్టిస్తున్న వైసీపీ నేతలు ఇకనైనా తగ్గాలని. లేదంటే జూన్ 4 తరువాత తగిన మూల్యం చెల్లించుకుంటారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఎన్నికలు అహంకారానికి ఆత్మగౌరవానికి మధ్య జరిగినవన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్‌ను అరాచకాంధ్రప్రదేశ్‌గా మార్చాడు. చట్టాన్ని తన కాళ్ల కింద నలిపేశాడు. ఐఏఎస్, ఐపీఎస్‌లను కూలీల కింద మార్చాడు. శాసనసభలో తీసుకున్న నిర్ణయాలను సైతం చెత్తబుట్టలో పడేశాడు. చట్టసభ నిర్ణయాలకు, వ్యవస్థలకు విలువ లేకుండా చేశాడు. జగన్‌రెడ్డి పాలన ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఒకప్పుడు బీహార్ ఎలా ఉండో నేడు ఏపీని అలా తయారు చేశాడు. బయటికి రాష్ట్రాలకు వెళితే ఏపీ అని చెప్పాలంటే తలదించుకునే పరిస్థితికి రాష్ట్రస్థాయిని జగన్ దిగజార్చాడని సోమిరెడ్డి దుయ్యబట్టారు.

### కడపలోనూ టీడీపీ గెలుస్తుంది

ఐదేళ్ల అరాచకాన్ని పారదోలేందుకు ప్రజలు భారీగా తరలివచ్చి ఓట్లు వేశారు. దాన్ని తట్టుకోలేక వైసీపీ నేతలు ఫ్రస్టేషన్‌లో దాడులకు తెగబడుతున్నారు. జగన్ రెడ్డికి చెందిన నీలి ఛానల్ తప్పుడు కథనాలను ప్రసారం చేస్తోంది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి వైసీపీ 100 సీట్లలో గెలుస్తుందని ఊకదంపుడు ప్రసారాలు చేసుకుంటోంది. టీడీపీ నేతలు, కార్యకర్తలపై దుర్మార్గంగా దాడులు జరుగుతున్నా సాక్షి తప్పుడు కథనాలు ప్రసారం చేయడం సిగ్గుచేటు. డీజీపీని, చీఫ్ సెక్రటరీని ఎన్నికల సంఘం పిలిపించి మందలించిన చరిత్ర ఏ రాష్ట్రంలోనూ జరగలేదని సోమిరెడ్డి తప్పుబట్టారు. రాష్ట్రం ఎవరి చేతిలో ఉంటే భవిష్యత్ బాగుంటుందో ఓటర్లకు తెలుసు. అందుకే వ్యయాన్ని లెక్కచేయకుండా దూర ప్రాంతాల నుండి వచ్చి మరీ ఓట్లు వేశారు. దీన్ని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు దగ్గరుండి దాడులు చేయిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి రావడం పక్కా. 135 సీట్లతో టీడీపీ గెలవబోతుంది. కడపలో కూడా వైసీపీ ఓడిపోతుంది. కడప పార్లమెంట్ పరిధిలో టీడీపీకి మెజార్టీ సీట్లు వస్తాయి. ఉమ్మడి నెల్లూరులో టీడీపీ 10 సీట్లలో గెలవబోతోంది. దుర్మార్గుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు టీడీపీకి అధికారం తెచ్చేలా జనం భారీగా ఓట్లు వేశారని సోమిరెడ్డి అన్నారు.

### చోద్యం చూస్తున్న పోలీసులు

వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బయటి ప్రాంతాల నుండి గూండాలను తీసుకువచ్చి సర్వేపల్లిలో టీడీపీ కార్యకర్తలపై దాడులు చేయిస్తుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారు. రాష్ట్రంలో అన్ని నియోజవర్గాల్లోనూ వైసీపీ నేతలు రెచ్చిపోతున్నారు. వైసీపీ నేతలు ఇకనైనా తగ్గాలి. గెలిచేది టీడీపీనే. గాంధీలా ఒక చెంపపై కొడితే మరొక చెంప చూపించమనేది ఎప్పుడో పోయింది. జూన్ 4 తరువాత వైసీపీ నేతలు తగిన మూల్యం చెల్లించుకుంటారు. వల్లభనేని వంశీ దగ్గర నుండి అందరికి ప్రజలు బుద్ధి చెబుతారు. ఎలక్షన్ కోడ్ వచ్చే వరకు దొంగసర్వేలు మీకు అనుకూలంగా చెప్పాయి. ఎలక్షన్ కోడ్ వచ్చాక అసలైన సర్వేలు వచ్చాయి. వైసీపీని ఎప్పుడు గద్దె దించుదామా అని ఏపీ ప్రజలు ఎదురు చూశారు. జగన్‌రెడ్డి చెల్లెళ్లు, తల్లే వైసీపీ ఓటమిని కోరుకున్నారు. జగన్ రెడ్డి కుట్రలను ప్రజలు అర్థం చేసుకుని తగిన బుద్ధి చెప్పారు. కూటమి భారీ విజయం సాధిస్తుందని సోమిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# వాడుకుని వదిలేయడం వైసీపీ నైజం

- వివరణ తీసుకోకుండానే అనర్హత వేటు వేశారు
- బీసీలను అణగదొక్కేలా వైసీపీ వ్యవహరించిందన్న జంగా కృష్ణమూర్తి

అమరావతి: ఇటీవల టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిపై శాసనమండలి ఛైర్మన్ మోషేను రాజు అనర్హత వేటు వేశారు. కృష్ణమూర్తిపై వేటు వేస్తూ బుధవారం అర్ధరాత్రి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనిపై కృష్ణమూర్తి స్పందిస్తూ... తన వివరణ తీసుకోకుండానే వేటు వేశారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ పదవి తనకు వ్యక్తిగతంగా వచ్చింది కాదని... బీసీ వర్గాలకు ఇచ్చిన పదవి అని చెప్పారు. వైసీపీ అధిష్ఠానం మండలి ఛైర్మన్ పై ఒత్తిడి తీసుకొచ్చి తనపై వేటు వేసేలా చేసిందని విమర్శించారు. బీసీల నాయకత్వాన్ని అణగదొక్కేలా వైసీపీ యత్నించిందని అన్నారు. ఎవరినైనా వాడుకుని వదిలేయడం వైసీపీ నైజమని దుయ్యబట్టారు. పార్టీ మారిన వల్లభనేని వంశీ, మద్దాలి గిరిపై రెండేళ్ల పాటు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. వైసీపీ తరపున ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా గెలుపొందిన కృష్ణమూర్తి ఇటీవలే ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. గతంలో ఆయన గురజాల నుంచి రెండు సార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.



పల్నాడు జిల్లాలో సీనియర్ రాజకీయ నేతగా ఆయనకు గుర్తింపు ఉంది.

చైతన్యరథం

# ఈసీ షాకుతో పోలీసుల్లో కదలిక

- పలువురు వైసీపీ రౌడీ మూకల అరెస్ట్
- పల్నాడులో వైసీపీ నేతల ఇళ్లలో పెట్రోల్ బాంబులు
- కారంపూడి ఘటనలో టీడీపీ నేతలూ అరెస్ట్
- పరామర్శకు వెళ్లకుండా టీడీపీ అగ్ర నేతల గృహ నిర్బంధాలు
- ఆగని వైసీపీ మూకల దాడులు
- టీడీపీకి ఓటు వేశారని వైజాగ్‌లో ఓ కుటుంబంపై దాడి
- సర్వేపల్లి టీడీపీ నేతలపై దాడులు
- బలవంతంగా జేసీ కుటుంబం హైదరాబాద్ తరలింపు
- గొడవలు అరికట్టాలని సీఎస్, డీజీపీ, ఈసీలకు హైకోర్ట్ ఆదేశం

అమరావతి, చైతన్యరథం: ఇన్నాళ్లూ అధికార పార్టీకి కొమ్ముకాసి ఎన్నికల్లోనూ, ఎన్నికల తర్వాత హింసాత్మక ఘటనలు జరుగుతున్నా కళ్లు మూసుకు కూర్చున్న పోలీస్ యంత్రాంగానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేయడంతో కొంత కదలిక వచ్చింది. హింసాత్మక ఘటనలపై సిఈసీ రాష్ట్ర ప్రభుత్వ సీఎస్‌ను, డీజీపీని ఢిల్లీకి పిలిపించి చీవాట్లు పెట్టడంతో క్షేత్రస్థాయిలోనూ పోలీసులు చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. హింసాత్మక ఘటనలకు పాల్పడిన వైసీపీ రౌడీ మూకలను అరెస్టులు చేస్తున్నారు. ఇప్పటికే చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులవర్తి నానిపై హత్యాయత్నం కేసులో 13 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. వీరికి తిరుపతి ఏడీజే కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. నిందుతులందర్నీ చిత్తూరు సబ్‌జైలుకు తరలించారు. వీరు కాక మరో 60 మందిని ఈ కేసులో అరెస్ట్ చేసే అవకాశముందని తెలుస్తోంది. పులవర్తి నాని తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించి తిరిగి వస్తుండగా వైసీపీ రౌడీ మూకలు పెద్దఎత్తున ఆయన కారుపై దాడి చేశారు. ఆయన్ను హత్య చేయడానికి ప్రయత్నించారు. పులవర్తి నాని తృటిలో తప్పించుకొని బయటపడ్డారు. ఇక మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనచరులు 15 కార్లలో మాచర్ల నుండి కారంపూడి చేరుకొని రాడ్లు, కట్టెలు చేత పట్టుకొని విధ్వంసం సృష్టించారు. టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. కొన్ని వాహనాలకు నిప్పు పెట్టారు. వీరిని అడ్డుకునేందుకు టీడీపీ నేతలు కూడా రోడ్లపైకి వచ్చారు. ఈ దాడుల ఘటనలకు సంబంధించి 12 మంది వైసీపీ నేతలను, 8 మంది టీడీపీ నేతలను అరెస్ట్ చేశారు. వీడియోల ఆధారంగా మిగిలిన వారిని కూడా గుర్తించి వారిని అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు.



### వైసీపీ నేతల ఇళ్లలో పెట్రోలు బాంబులు, మారణాయుధాలు

ఈసీ అగ్రహంతో కదిలిన పోలీసులు పల్నాడు జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలుగా ఉన్న గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వైసీపీ నేతల ఇళ్లలో పెట్రోల్ బాంబులు దొరికాయి. గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో ఐదుగురి ఇళ్లపైన పెట్రోలు బాంబులు, వేట కొడవళ్లు, బీరు బాటిళ్లు, రాళ్లు దొరికాయి. పోలీసులు వీటిని స్వాధీనం చేసుకొని ఆ ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే సత్తెనపల్లి నియోజకవర్గంలో ముప్పాళ్ల మండలం మాదాలలోనూ వైసీపీ నేత ఇంట్లో పెట్రోల్ బాంబులు దొరికాయి. అతన్ని అదుపులోకి తీసుకున్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. అసలు పెట్రోల్ బాంబులు ఎవరు తయారు చేస్తున్నారో కూడా కనిపెట్టి వారినీ అరెస్ట్ చేస్తామన్నారు. పల్నాడు జిల్లాలో అదనపు బలగాలను దించామని, పరిస్థితులను అదుపులోకి తెస్తున్నామని చెప్పారు. కాగా అంతకుముందు పల్నాడు జిల్లాలో దాడులకు గురైన టీడీపీ కార్యకర్తలు, నేతలకు ధైర్యం చెప్పి అండగా నిలిచేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు నియమించిన కమిటీలోని సభ్యులను పోలీసులు ఎక్కడిక్కడ గృహ నిర్బంధం చేశారు. పల్నాడు జిల్లా నేతలైన యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, జంగాకృష్ణమూర్తి, లావు కృష్ణదేవరాయలను వారి ఇళ్లలోనే గృహ నిర్బందం చేశారు. వైజాగ్‌లోని భోగాపురంలో ఓ ఫంక్షన్‌కు వెళ్లిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమాను అక్కడే నిర్బంధించారు. అదేవిధంగా మాజీ మంత్రి, మరో పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబును కూడా గృహ నిర్బందంలో ఉంచారు. పోలీసుల తీరుపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఇప్పటికీ వైసీపీ కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు.

### ఆగని వైసీపీ రౌడీ మూకల దాడులు

ఓడిపోతామనే నైరాశ్యంలో ఉన్న వైసీపీ శ్రేణులు దాడులను ఇంకా కొనసాగిస్తున్నాయి. వైజాగ్‌లోని ఒక కుటుంబం టీడీపీకి ఓటు వేశారనే దుగ్ధతో ఆ ఇంట్లోకి చొరబడి ఇద్దరు మహిళలు, ఒక యువకుడి తలలను పగల కొట్టారు. ఆ ఇంట్లోనే ఉంటున్న ఓ గర్భవతిపై కూడా కనికరం లేకుండా దాడి చేశారు. వైసీపీ మూకలు తమకు ఓటు వేయాలని డబ్బు ఆశ చూపినా తాము తీసుకోలేదని, తాము టీడీపీకే ఓటు వేశామని, అది తట్టుకోలేకే తమపై దాడులు చేశారని బాధితులు తెలిపారు. ఇక నెల్లూరు జిల్లా సర్వేపల్లిలోనూ వైసీపీ మూకలు దాడులకు తెగబడ్డారు. నడిరోడ్డుపై కర్రలు, రాడ్డులతో హల్‌చల్ చేశారు. టీడీపీ నేత గంపా విజయ్ ఇంటిపై దాడి చేశారు. చింతోపులో టీడీపీ కార్యకర్త చంద్రశేఖర్ ఇంటిపైకి దాడికి పాల్పడ్డారు. ఇక సత్యసాయిజిల్లాకు చెందిన ఓ టీడీపీ నేతపై కర్నాటకలో వైసీపీ మూకలు దాడి చేశాయి. పెనుగొండ మండలం మావుటూరుకు చెందిన టీడీపీ నాయకుడు కిష్టప్పపై రాజశేఖర్ అనే వైసీపీ నేత కత్రతో దాడి చేశాడు. తలకు గాయమైన కిష్టప్ప పావగడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

### బలవంతంగా జేసీ కుటుంబం హైదరాబాద్‌కు తరలింపు

భారీ భద్రత మధ్య తాడిపత్రిలోని జేసీ దివాకర్ రెడ్డి ఫ్యామిలీని పోలీసులు హైదరాబాద్ తరలించారు. జేసీ దివాకర్ రెడ్డి, ఆయన కుమారుడు జేసీ పవన్ కుమార్ రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను పోలీసులు హైదరాబాద్‌కు పంపించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి భార్య, సోదరి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. జేసీ దివాకర్ రెడ్డి సహాయకులను ఇంట్లోకి పంపించేందుకు పోలీసులు అంగీకరించలేదు. విషయం తెలుసుకున్న దివాకర్ రెడ్డి తనయుడు జేసీ పవన్ కుమార్ రెడ్డి హైదరాబాద్ నుంచి తాడిపత్రి వచ్చారు. పవన్‌ను కూడా ఇంట్లోకి పంపేందుకు పోలీసులు అంగీకరించలేదు. తన కన్నతల్లి అనారోగ్యం తో ఉంటే ఇంట్లోకి వెళ్లొద్దంటూ అడ్డుకుంటున్న పోలీసులపై పవన్ మండిపడ్డారు. దాంతో పవన్ కుమార్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తాడిపత్రిలో ఉండడానికి వీలు లేదని తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. ఆ క్రమంలో జేసీ ఫ్యామిలీని భారీ భద్రత మధ్య హైదరాబాద్ తరలించారు. పోలింగ్ అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో తాడిపత్రిలో పోలీసులు 144 సెక్షన్ విధించారు. జేసీ దివాకర్ రెడ్డి నివాసం వద్ద, ఆయన రాజకీయ ప్రత్యర్థి కేతిరెడ్డి నివాసం వద్ద పోలీసు బలగాలను భారీగా మోహరించారు.

### గొడవలను అరికట్టండి... సీఎస్, డీజీపీ, ఈసీలకు హైకోర్ట్ ఆదేశాలు

ఎన్నికల అనంతరం కూడా రాష్ట్రంలో కొనసాగుతున్న హింసాత్మక ఘటనపై హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. ఎన్నికల తర్వాత కూడా దాడులు ఆగడం లేదని, గొడవలను నియంత్రించడంలో పోలీసులు విఫలయమ్యారని పిటీషన్‌లో పేర్కొన్నారు. అల్లర్లు జరగకుండా సీఎస్, డీజీపీని ఆదేశించాలని పిటీషనర్ తరుపు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లాలో ఇప్పటికే 144 సెక్షన్ అమలు చేశామని ప్రభుత్వం తరుపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు గొడవలను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వ సీఎస్, డీజీపీ, ఈసీలను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.





## 'ల్యాండ్' చట్టంతో మరిన్ని భూ సమస్యలు

- దీనిపై ప్రజల్లో భయాందోళనలు
- వీవీ లక్ష్మీనారాయణ విమర్శ

అనకాపల్లి: రాష్ట్రంలో ఇటీవల తీవ్ర చర్చనీయాంశంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. ఆయన గురువారం అనకాపల్లిలో న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వ చట్టాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఉండకూడదని అభిప్రాయపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా ఉందని అన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే భూ సమస్యలు మరింత పెరుగుతాయని లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఈ చట్టంలోని కొన్ని సెక్షన్లు ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను నిరసిస్తూ న్యాయవాదులు నిరసన దీక్ష చేశారని, అనకాపల్లిలో న్యాయవాదులు 100 రోజులు దీక్ష చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు.



ప్రజలకు ఉపయోగపడే చట్టం చేసేలా న్యాయవాదులు కృషి చేయాలని లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.

#### టీడీపీ నేతలకు సమాచారం లేకుండా

## స్ట్రాంగ్‌రూమ్ తెరిచిన అధికారులు

### - విజయనగరంలో వివాదం

విజయనగరం: టీడీపీ నాయకులకు సమాచారం ఇవ్వకుండా వైసీపీ నేతలను మాత్రమే పిలిచి వారి సమక్షంలో విజయనగరంలో స్ట్రాంగ్‌రూమ్ తెరవటంపై విమర్శలు వస్తున్నాయి. గురువారం స్ట్రాంగ్ రూమ్ తెరిచిన అధికారులు అక్కడి పోస్టల్ బ్యాలెట్‌లను కలెక్టరేట్‌కి తరలించారు. దీనిపై తమకు సమాచారవ ఇవ్వలేదని టీడీపీ, స్వతంత్ర అభ్యర్థులు ఆందోళనకు దిగారు. వైసీపీ నేతలకు మాత్రమే సమాచారం ఇచ్చి, తమకెందుకు తెలియపరచలేదని అధికారులను టీడీపీ నేతలు నిలదీశారు.

విజయనగరం తహసీల్దార్ ఆఫీస్ దగ్గర టీడీపీ, స్వతంత్ర అభ్యర్థులు ఆందోళనకు దిగారు. జిల్లా అధికారుల తీరుపై ఎన్నికల అధికారులకు టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అయితే స్ట్రాంగ్ రూమ్ తెరిచి, పోస్టల్ బ్యాలెట్లను తరలించిన ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేశామని జేసీ కార్తీక్ తెలిపారు.

# జగన్ ప్రేరేపిత దాడులు!



మన్నవ సుబ్బారావు

[illegible]

# అక్రమ ఇసుక తవ్వకాలపై సుప్రీం ఆగ్రహం


- అక్రమ రీచ్‌లు మూసేయాలని స్పష్టీకరణ
- తవ్వకాలకు మార్గదర్శకాలు విడుదల



[illegible]

# పోలీసుల వైఫల్యంతోనే దాడులు

- మండిపడ్డ చంద్రబాబు
- తప్పు చేసిన పోలీసు అధికారులపై కేసు పెట్టాలని డిమాండ్



[illegible]

# సీఏఏపై అసత్య ప్రచారం

## - ప్రతిపక్షాల వ్యాఖ్యలపై మండిపడ్డ మోదీ



ఢిల్లీ: సీఏఏ అమలు ప్రక్రియను వేగవంతం చేసిన కేంద్ర ప్రభుత్వం తొలి విడతలో 14 మందికి భారత పౌరసత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. [illegible]

# కొందరి పొరపాటు వల్లే పీఓకేపై నియంత్రణ కోల్పోయాం..

## - నెహ్రూపై విదేశాంగ మంత్రి పరోక్ష విమర్శలు



ఢిల్లీ: [illegible]

# కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో మరో ఊరట

## - ఈడీకి మరో షాక్..!



ఢిల్లీ: [illegible]

# చార్‌ధామ్ యాత్రకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక ఆదేశాలు



ఉత్తరాఖండ్: [illegible]

# స్లోవేకియా ప్రధానిపైహత్యాయత్నంచేసిన...

# ఆ 71 ఏళ్ల షూటర్ ఎవరు?



స్లోవేకియా: [illegible]

# మిలిటరీ కోసం భారతీయ పౌరుల్ని రిక్రూట్ చేయడం లేదు : రష్యా



మాస్కో: [illegible]